క్లుప్తంగా

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

నాగర్‌కర్నూల్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగర్‌కర్నూల్, తాడూరు మండలంలోని వివిధ పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బెంది రాజారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, అకాడమిక్ కన్వీనర్ డాక్టర్ సురేఖ, పెంట్యానాయక్, నాగరాజు, జగదీశ్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, బిచ్చారావు, భాస్కర్‌రావు, రాజ శేఖర్‌రావు, భాస్కర్ గౌడ్, లక్ష్మణ్, రామకృష్ణ, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

చర్చి ఆస్తులను కాపాడుతాం

నాగర్‌కర్నూల్‌రూరల్: నాగర్‌కర్నూల్ ఎంబీ చర్చి ఆస్తులను కాపాడేందుకు కట్టుబడి ఉంటామని బీఎస్పీ నాయకులు కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం ఎంబీ చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. 125 ఏళ్ల చరిత్ర కలిగిన చర్చిని, చర్చి ఆస్తులను కొంత మంది స్వార్థం కోసం అమ్ముకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. 64 ఎకరాల భూమి, పాఠశాల భవనానికి ఎలాంటి ఆటంకం జరిగినా ఊరుకునే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో చర్చ్ కౌన్సిల్ అధ్యక్షులు జోసెఫ్, సభ్యులు రవికుమార్, జానీ, దినాకర్, విజయ్‌కుమార్, బీఎస్పీ నాయకులు పృథ్వీరాజ్, ఆనందర్, కళ్యాణ్, మల్లేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల 'హాథ్ సే హాథ్ జోడో' యాత్ర

కల్వకుర్తి టౌన్: కాంగ్రెస్ పార్టీని ప్రజలలోకి తీసుకెళ్లేందుకు పార్టీ చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో యాత్ర మంగళవారం పట్టణంలో ఆ పార్టీ నాయకులు చేపట్టారు. పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా, మార్కెట్ కార్యాలయంలోని కూరగాయల మార్కెట్, అక్కడి పరిసర కాలనీలలో నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజయ్‌కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, జగన్, శేఖర్, షాకీర్, గోపాల్, సైదులు, జంగయ్య, అశోక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం ప్రకటనపై హర్షం

కల్వకుర్తి టౌన్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న గెస్టు లెక్చరర్లకు ఏడాది జీతం అందేటట్లుగా ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో విద్యాశాఖకు సిఫార్సు చేయడంపై గెస్టు లెక్చరర్ల సంఘం రాష్ట్ర నాయకులు సదానందం మంగళవారం ఒక ప్రకటనలో హర్షం తెలియజేశారు. రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1,654 మంది గెస్టు లెక్చరర్లకు ఈ నిర్ణయం తీపి కబురని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా జేఎల్ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా గెస్టు లెక్చరర్లకు వెయిటేజీ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కోరారు.

మల్లేశ్వరంలో నీటి సమస్యపై పరిష్కారం

పెంట్లవెల్లి: మండల పరిధిలోని మల్లేశ్వరంలో రానున్న వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని నీటి సమస్య రాకూడదని ఆ గ్రామ సర్పంచ్ తిరుపాటి నాగరాజు మంగళవారం నాలుగు బోర్లను రీక్లీనింగ్ చేయించి కొత్త కేసింగ్ పైపులను వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వేసవి కాలంలో మంచినీటి సమస్య ఉండకూడదని ముందస్తుగానే చేతి పంపులను రిపేర్ చేయించి రీక్లీనింగ్ చేయిస్తున్నట్లు, ఇకపై నీటి సమస్య ఉండదని ఆయన తెలియజేశారు.

నాణ్యమైన విద్యుత్ అందించాలి



చారకొండ: రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం రైతులతో కలిసి కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యుత్ వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. అనంతరం విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు కరెంట్ కోతలు విధిస్తు పంటలను నష్ట పరుస్తుందని అన్నారు. కార్యక్రమంలో వెంకట్ గౌడ్, శంకర్, రైతులు తదితరులు ఉన్నారు.

మండలి చైర్మన్‌కు ఘన సన్మానం

వెల్దండ: మండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎమ్మెల్సీగా ఎన్నికైన బండ ప్రకాష్‌ను మంగళవారం మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ అధ్యక్షుడు కాసారపు వెంకటయ్యముదిరాజ్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు మల్లేష్‌ముదిరాజ్, నూకం వెంకటయ్యాముదిరాజ్, నాయకులు కృష్ణాముదిరాజ్, శేఖర్‌ముదిరాజ్, మల్లయ్య, బాల్‌రాజ్, శ్రీశైలం, దేవేందర్, ఆయా గ్రామాల సంఘం అధ్యక్షులు చంద్రయ్య, లాలయ్య, శ్రీనివాసులు, శంకర్, శివ, శంకర్, విజయ్, బాలకృష్ణ, రవి, శ్రీను, తదితరులు ఉన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి



అమర జవాన్లకు నివాళులర్పిస్తున్న బీజేవైఎం నాయకులు

తెలకపల్లి: మండల కేంద్రంలోని కాంప్లెక్స్ మీటింగ్ హాల్‌లో మంగళవారం ఎంపీపీ కొమ్ము మధు ఆధ్వర్యంలో పుల్వామా అమర జవాన్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. దేశరక్షణలో జవానులు ఎంతో ధైర్యంగా దేశాన్ని రక్షిస్తున్నారని అన్నారు. తెలకపల్లి యూత్ ఆధ్వర్యంలో తెలకపల్లి పురవీధుల్లో వివిధ సంఘాల నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నెహ్రూ చౌరస్తాలో పుల్వామా వీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సబితారాణి, ఎంపీడీఓ చెన్నమ్మ, నయాబ్ తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీడీఓ సూపరింటెండెంట్ భాస్కర్, ఎంపీటీసీ సభ్యుడు సభ్యుడు రమేశ్, కళాకారుడు ఉదయ్‌కుమార్, గడ్డంపల్లి సర్పంచ్ లక్ష్మయ్య, ఎంపీఓ వెంకటయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో పుల్వామా దాడిలో అమరులైన 40 మంది వీర జవానుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువమోర్చ మండల అధ్యక్షుడు పరుశరాములు, సురేందర్‌గౌడ్, నర్సింహ, నరేశ్‌గౌడ్, రవిగౌడ్, బాబి, గిరిధర్‌రెడ్డి, దయాకర్, పర్వతాలు, అంజి, తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో..

పుల్వామా దాడుల్లో అమరులైన వీరజవానులకు మంగళవారం రాత్రి పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో ఏబీవీపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో వనివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా జవానుల హత్యకు కారణమైన పాకిస్తాన్‌ను దేశప్రజలు సహించే ప్రసక్తి లేదని ఏబీవీపీ నాయకులు అన్నారు.

లింగాల: దేశ రక్షణలో గత నాలుగేళ్ల క్రితం పుల్వామా జవాన్ల వీరమరణం మరువలేనిదని సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుల్వామా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పుల్వామా డే గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం మోటివేషనల్ స్పీకర్ ఎ.శ్రీనునాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆంగ్ల సబ్జెక్ట్ ఫెస్టివల్, మోటివేషనల్ తరగతులను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగమ్మ, హెచ్‌ఎం శేఖర్, సర్పంచ్ తిర్పతయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రాథోడ్, ఎస్‌ఎంసీ చైర్మన్ ప్రేమ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



లింగాలలో పుల్వామా డేలో విద్యార్థులు ప్రదర్శించిన ఓ సన్నివేశం

రైతులకు రావేఫ్ విద్యార్థుల అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న రావేఫ్ విద్యార్థులు

తెలకపల్లి: మండలంలోని దాసుపల్లిలో పాలెం వ్యవసాయ కళాశాల రావేఫ్ విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనాత్మక కార్యక్రమం నిర్వహించారు. రైతులకు వారి గ్రామంలో ఉన్న వనరులు, పంటల గురించి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఏఏ వనరులు ఉన్నాయి, ఎలాంటి పంటలు వేసుకోవాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పార్వతమ్మ, పంచాయతీ కార్యదర్శి నజీబ్, రావేఫ్ విద్యార్థులు ఉమ, రష్మిత, వర్షిక, ప్రీతి, పూజ పాల్గొన్నారు.

అల్పాహారానికి ఆర్థిక సాయం

కల్వకుర్తిరూరల్: మండలంలోని ఎల్లికల్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. తరగతులకు హాజరయ్యే విద్యార్థులు అల్పాహారం కోసం ఇబ్బందులు పడుతున్నారు. వారి ఇబ్బందులను గుర్తించి విద్యాకమిటీ చైర్మన్ దాతలను సంప్రదించారు. దాత రామకృష్ణ రూ.20 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. చైర్మన్ బ్రహ్మం రూ.20 వేలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌కు మంగళవారం అందించారు.

పాఠశాలలో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

తెలకపల్లి: గురుకుల పాఠశాలల్లో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య అన్నారు. మంగళవారం మండలంలో పలు పాఠశాలను ఆయన సందర్శించారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ శాసన మండలి నియోజకవర్గ ప్రచారంలో భాగంగా మండలంలో పలు పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాల, కేజీబీవీ పాఠశాల సమస్యలను పరిష్కరించాలన్నారు. కేర్ టేకర్, డిప్యూటీ వార్డెన్‌లను వెంటనే నియమించాలని వారికి ఆరోగ్య కార్డులు వర్తింపచేయాలని, బోధన, బోధనేతర సిబ్బందిని నియమించాలన్నారు. యూటీఎఫ్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిగా పాపన్నగారి మాణిక్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసనమండలికి పంపించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కృష్ణ, సీనియర్ నాయకులు తిరుపతయ్య, బాలరాజు, అజయ్, సునిల్‌కుమార్‌లు పాల్గొన్నారు.



కస్తూర్బా పాఠశాలలో మాణిక్‌రెడ్డిని గెలిపించాలని పోస్టర్ విడుదల చేస్తున్న జంగయ్య

బాధిత కుటుంబానికి..

వెల్దండ: మండల పరిధిలోని నారాయణపూర్‌తండాకు చెందిన పాత్లవత్ రాజు మృతిచెందాడు. ఈ మేరకు బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా గోలి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. అలాగే బాధితుడి చెల్లెలి వివాహ నిమిత్తం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు రూ.లక్ష విరాళం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజినాయక్, నాయకులు తారాసింగ్, శ్రీనునాయక్, భుజంగం,సురేష్, రమేష్, మధు, తదితరులు ఉన్నారు.

చారకొండ: అనారోగ్యంతో బాధపడుతున్న రాత్లవత్ చిట్టికి అండగా ఉంటామని ఎస్‌జేవై ట్రస్టు చైర్మన్ జూపల్లి వెంకటయ్య యాదవ్ అన్నారు. మండలంలోని జేపల్లి పంచాయతీ పరిధిలోని దొంగల గుట్ట తండాలో గత కొన్ని రోజులుగా నరాల బలహీనతతో బాధపడుతూ అనారోగ్యానికి గురైంది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్, ఎస్‌జేవై ట్రస్టు చైర్మన్ వెంకటయ్య యాదవ్ మంగళవారం వారి నివాసంలో బాధితురాలిని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు రామస్వామి, శేఖర్, జయందర్, కూబ్యా, పున్యా, మల్లికార్జున్ చంద్రు ఉన్నారు.

శ్మశానవాటిక ఆక్రమణలను అరికట్టాలి

కొల్లాపూర్: మండలంలోని మొలచింతలపల్లిలో దళితుల శ్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన దళితులు కోరారు. ఈమేరకు వారు ఆర్డీఓ హనుమనాయక్, తహసీల్దార్ రమేష్‌నాయక్‌లకు వినతిపత్రాలు అందజేశారు. గ్రామంలోని బ్రిడ్జి సమీపంలో ఎస్సీల శ్మశానవాటిక కోసం 3.14 ఎకరాల భూమి కేటాయించారన్నారు. అయితే కొందరు వ్యక్తులు ఆ స్థలాన్ని కబ్జా చేసుకుని తోటలు సాగుచేసుకుంటున్నారని వారు వివరించారు. ప్రస్తుతం శ్మశానవాటికకు అర ఎకరం స్థలం కూడా లేకుండా పోయిందన్నారు. అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించాలని కోరారు. శ్మశాన వాటిక స్థలానికి సంభందించిన పత్రాలను అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో చిన్నపోగు వెంకటస్వామి, పుట్టపోగు అర్జనయ్య, బాలకృష్ణ, ప్రవీణ్‌కుమార్, చిన్నకురుమయ్య, మధు, కర్నె చిన్నయ్య తదితరులున్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దళితులు

ఈదమ్మ జాతరకు తరలిన భక్తులు

కొల్లాపూర్: పట్టణంలో ఈదమ్మ జాతరకు మంగళవారం భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. మూడో మంగళవారం సందర్భంగా ఈదమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాలతో భక్తులు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే రైతు కమిటీల నాయకులు జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఎయిడ్స్‌పై కళాజాత



కల్వకుర్తి టౌన్: ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని న్యాకో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం పట్టణంలోని బస్టాండ్‌లో ప్రయాణికులు, ప్రజలు, విద్యార్థులకు ఎయిడ్స్‌పై వెన్నెల కల్చరల్ అకాడమీ ద్వారా కళాజాత నిర్వహించారు. కార్యక్రమంలో న్యాకో కల్వకుర్తి ప్రోగ్రాం కౌన్సిలర్ లింగయ్య, రజిత, వెన్నెల కల్చరల్ అకాడమీ బృందం సభ్యులు నర్సింహ, రవిశంకర్, శ్రీనివాసులు, వెంకటేష్, యాదగిరిలు పాల్గొన్నారు.

పరామర్శ

తెలకపల్లి: కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి మంగళవారం మధ్యాహ్నం స్థానిక మండల కేంద్రంలో పలువురిని పరామర్శించారు. పక్షవాతంతో బాధపడుతున్న గడ్డమీది పరుశరాములు, బాలమశయ్యల ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన మరో బాధితుడిని పరామర్శించారు. ఈ మేరకు ముగ్గురికి రూ. 5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.



19న గిరిజన మహాసభను జయప్రదం చేయండి

అచ్చంపేట: పట్టణంలో ఈనెల 19న జరిగే గిరిజన మహాసభను జయప్రదం చేయాలని గిరిజన సంఘం కార్యదర్శి హరీష్‌నాయక్ కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కులను కాలరాస్తున్నారన్నారు. బడ్జెట్‌లో గిరిజనులకు మొండి చేయి చూపించారని విమర్శించారు. సీఎం కేసీఆర్ గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి బీసీ కులాల వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలని చూస్తున్నారన్నారు. అలాగే గిరిజన తండాలను గ్రామపంచాయతీగా చేసిన వాటిని రెవెన్యూ గ్రామాలుగా గుర్తించలేదన్నారు.

శివస్వాములకు అన్నదానం



యాపట్లలో శివస్వాముల ఇరుముడి కార్యక్రమంలో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి

మన్ననూర్: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివమాలలు ధరించిన శివస్వాములు పాదయాత్రగా శ్రీశైలం దర్శనానికి వస్తున్న క్రమంలో స్థానిక ఉమామహేశ్వర కాలనీ సమీపంలో శిబిరాలు ఏర్పాటు చేసి అన్నదానం చేస్తున్నారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట్, మాగనూర్ మండలం గుడెబల్లూర్‌కు చెందిన వారు అన్నదానం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానికంగా రెవెన్యూ, ఫారెస్టు అధికారులు, స్థల దాత మహేందర్‌గౌడ్‌లతో పాటు మరి కొంత మంది గ్రామస్తులు తమకు సహకారం అందిస్తున్నట్లు నిర్వాహకులు గుండప్ప, ప్రశాంత్‌రెడ్డి, వినోద్‌గౌడ్, నవీన్‌యాదవ్, గణేష్, హరీష్‌లు తెలిపారు. అదేవిధంగా ఆర్డబ్ల్యూఎస్ వారి ఆదేశాల మేరకు వటువర్లపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పాదయాత్రగా వెళ్తున్న శివ స్వాములకు తాగునీటి వసతి కల్పిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ చత్రునాయక్ తెలిపారు.

పెద్దకొత్తపల్లి: యాపట్లలోని శివస్వాముల ఇరుముడి కార్యక్రమంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మంగళవారం పాల్గొని శివస్వాములకు ఇరుముడులను సమర్పించారు. కార్యక్రమంలో గణేశ్‌రావు, ప్రసాద్‌రావు, రాజేందర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సురేశ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయం వద్ద శివస్వాముల ఇరుముడిలో ఎంపీటీసీ రేణుకానాగరాజులు పాల్గొని శివస్వాములతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

తెలకపల్లి: మండల కేంద్రమైన తెలకపల్లిలో ఎక్సైజ్ కార్యాలయం వద్ద మంగళవారం శివస్వాములకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పాదయాత్రగా శ్రీశైలం వెళ్తున్న శివస్వాములకు ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఎక్సైజ్ సూపరింటెండెంట్ షేక్ ఫయాజుద్దీన్ సిబ్బందితో కలిసి అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ జనార్దన్, బాలవర్ధన్‌రెడ్డి, సిబ్బంది నాగార్జున, ముజాఫర్, స్వప్న, రేఖ, మండల గౌడ సంఘం అధ్యక్షులు వేముల ఆంజనేయులు గౌడ్, విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



శివాలయంలో అన్నదానం చేస్తున్న భక్తులు

మన్ననూర్: మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని దోమలపెంటలోని శివాలయంలో మూడు రోజుల పాటు అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ బాధ్యుడు జంగయ్య తెలిపారు. అదేవిధంగా జెన్‌కో ఎస్ఈ రవింద్ర కుమార్ సమక్షంలో పాదయాత్ర చేసే స్వాములకు మజ్జిగ, పండ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈ రమేష్, ఏడీఈ నారాయణరెడ్డి, అబ్దుల్లా, రాములు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

తండాల్లో ఎక్సైజ్ అధికారుల దాడులు



పెద్దకొత్తపల్లి: నక్కితండా, వేడుకరావుపల్లితండా, యాపట్ల తండాలపై కొల్లాపూర్ ఎక్సైజ్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించి 15 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు తెలిపారు. 650 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాలలో అక్రమంగా నాటు సారా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్సైజ్ అధికారులు పరమేశ్‌గౌడ్, రాజారవి, దస్తగిరి, పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

కోడేరు: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖ మంత్రిగా జ్యోతి, కలెక్టర్‌గా ఐశ్వర్య, డీఈఓగా రిషిత, ఎంఈఓగా రాకేష్, హెచ్‌ఎంగా గణేష్‌తో పాటు మరికొంత మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేసినట్లు హెచ్‌ఎం కృష్ణయ్య తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ఉపాధ్యాయులు

నర్సరీల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన నర్సరీల నిర్వహణపై గ్రామస్థాయి సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఎంపీడీఓ గంగమోహన్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అంతారం, ఎటిదారుపల్లి, నాగదేవుపల్లి, ఐతోల్‌లలోని నర్సరీలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నర్సరీల నిర్వాహకులకు మొక్కల పెంపకంపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మనోహర్, జయమ్మ, పంచాయతీ కార్యదర్శులు ఉమ, మౌనిక, మాజీ సర్పంచ్ చిన రాములు, నర్సరీల నిర్వాహకులు, కూలీలు పాల్గొన్నారు.



సలహాలు ఇస్తున్న ఎంపీడీఓ గంగమోహన్

అడవిలో వెళ్లొద్దు

లింగాల: శివ స్వాములు శ్రీశైలం వెళ్లేందుకు అడవీ ప్రాంతం ద్వారా అనుమతి లేదని అటవీ శాఖ బీట్ ఆఫీసర్ ఖాదర్‌పాష తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చెన్నంపల్లి, పద్మన్నపల్లి గ్రామాల స్వాములకు బీట్ ఆఫీసర్ అవగాహన కల్పించారు. ఇరుముడి ధరించిన స్వాములు కాలినడకన వెళ్లేవారు అచ్చంపేట, మన్ననూర్ ప్రధాన రహదారి వెంట వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. నల్లమల అటవీ ప్రాంతంలో వన్య ప్రాణుల సంచారం అధికంగా ఉందని, ఇలాంటి సమయంలో అటవీ ప్రాంతం ద్వారా శ్రీశైలం పుణ్య క్షేత్రానికి వెళ్లడం శ్రేయస్కరం కాదన్నారు.



యోగాతో ఆరోగ్యం



తాడూరు: నిత్యం యోగా చేస్తే ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ వెంకటదాసు అన్నారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకునే వారి జాబితాను కంప్యూటర్‌లో నమోదు చేయాలన్నారు. అదే విధంగా ఆస్పత్రి పరిసరాలు, పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎండీ ఇస్మాయిల్, సిబ్బంది శ్రీనివాసులు, శారద, సారమ్మ, ఆశావర్కర్లు తదితరులు ఉన్నారు.

మేడిపూర్‌లో 'కంటివెలుగు' ప్రారంభం

తాడూరు: మండలంలోని మేడిపూర్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం సర్పంచ్ ప్రమీలమ్మ ప్రారంభించారు. దృష్టి లోపం ఉన్న వారంతా గ్రామపంచాయతీ దగ్గరకు వచ్చి వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన కంటి పరీక్షా కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు అంధత్వ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు జంగిరెడ్డి, పరమేశ్, శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల పరిధిలోని జటప్రోల్‌లో రెండవ విడత కంటి వెలుగు కేంద్రాన్ని మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ ఎస్‌కె ఖాజా ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్‌కె ఖాజా, వైస్ ఎంపీపీ భీంరెడ్డి, డా చంద్రశేఖర్, శివ, విద్యాసాగర్, శివ, రమేష్, అరుణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై పనిభారం తగ్గించాలి

అచ్చంపేట: అంగన్‌వాడీలపై పనిభారం తగ్గించి, కనీస వేతం రూ.26వేలు ఇవ్వాలని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పార్వతమ్మ కోరారు. మంగళవారం ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నాకు బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీలతో వెట్టిచాకిరి చేయిస్తోందని, కనీస వేతన చట్టం ప్రకారం ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.5లక్షలు, ఆయాలకు రూ.3లక్షలు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కలమ్మ, విమలమ్మ, మంజుల, జ్యోతి, అనిత, లక్ష్మి, సీఐటీయూ నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌రూరల్: అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వడంతో పాటు రిటైర్‌మెంట్ బెనిఫిట్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ సహాయ కార్యదర్శి పాదిల రామయ్య డిమాండ్ చేశారు. మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు యాదమ్మ, లక్ష్మీ, అంజనమ్మ, సువర్చల, అనురాధ, అలివేల, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



ధర్నాకు బయలు దేరిన అంగన్‌వాడీలు

శివపార్వతుల ఊరేగింపు

తాడూరు: మండల కేంద్రంలో పూజారి జంగం శంకరయ్య ఆధ్వర్యంలో శివస్వాములు మంగళవారం శివపార్వతుల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. శివస్వాములంతా వివిధ విన్యాసాలతో ఊరేగింపు నిర్వహించారు. బుధవారం వీరభద్ర సేవ, అగ్నిగుండ ప్రవేశం, వీరభద్రుడి వేషధారణ, కర్నాటక భక్తులతో ఖడ్గాలు, నృత్యప్రదర్శనలు, 40 ఫీట్ల నూలు తాడు తీయడం, గుంజడం వంటి పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పూజారి తెలిపారు.